క్లుప్తంగా

తారు రోడ్డు వేయండి



కంకర మాత్రమే వేసిన సైదాపురం-జాలపర్తి రోడ్డు

తొండూరు : మండలంలోని సైదాపురం నుంచి జాలపర్తి వరకు తారు రోడ్డు మంజూరైంది. అయితే సదరు కాంట్రాక్టర్లు కంకర మాత్రమే వేశారు. ఈ దారిలో రైతులు గడ్డి మూటలు తదితర బరువులు తీసుకెళుతూ చాలాసార్లు కిందపడ్డారు. ఈ రోడ్డును తక్షణమే పూర్తి చేయాలని సైదాపురం గ్రామస్తులు కోరుతున్నారు.

హెల్మెట్ ధరించాలి

సింహాద్రిపురం : ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని ఎస్‌ఐ తులసీ నాగ ప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన స్థానికంగా వాహనాల తనిఖీ నిర్వహించి రికార్డులు లేని వారికి జరిమానా విధించారు.

పరిశుభ్రతా కార్యక్రమం

పులివెందుల టౌన్ : పట్టణంలోని ఫుడ్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఎన్‌ఎస్‌ఎస్ ప్రొగ్రాం అధికారులు జయమ్మ, నివేదితలు విద్యార్థి వలంటీర్లతో కలసి వ్యర్థాలను తొలగించారు.

ఉచితంగా రేబిస్ వ్యాధి టీకాలు

ఎర్రగుంట్ల : పట్టణంలోని పశువైద్యశాలలో కుక్కలకు ఉచితంగా రేబిస్ టీకాలను వేస్తున్నట్లు పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ బి.మునెయ్య తెలిపారు. శనివారం ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్యాంపులో ఆయనతోపాటు మున్సిపల్ కమిషనర్ శేషఫణి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో చిలంకూరు పశువైద్యశాల వైద్యుడు మహేశ్వరరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ టూర్‌తో సాంకేతిక పరిజ్ఞానం

ఎర్రగుంట్ల : విద్యార్థులను తరచూ టాలెంట్ టెస్ట్‌లతోపాటు ఇండస్ట్రియల్ టూర్‌లకు తిప్పడంతో వారిలోని సృజనాత్మకతను వెలికితీసి వారిలో సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించవచ్చునని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయరెడ్డి తెలిపారు. శనివారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని 9,10 విద్యార్థులను ఐటీఐ కళాశాలకు ఇండస్ట్రియల్ టూర్‌కు తీసుకెళ్లారు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అవకాశాలు ఉన్నాయన్నారు.

వితరణ

ముద్దనూరు : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాలకు మైక్ సౌండ్ సిస్టం, వాటర్ ట్యాంక్, తాగునీటి వసతి కల్పనకు దాతలు రూ.1 లక్ష విలువైన సామగ్రిని వితరణగా అందజేశారు. శనివారం పాఠశాలలో చదివిన పూర్వవిద్యార్థులు, పాఠశాలలో గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు, ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలలో వసతుల కల్పనకు సామగ్రిని అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజబాబు తెలిపారు.

సమస్యలుంటే తెలపండి

చక్రాయపేట : స్థానిక ఎస్సీ, బీసీ హాస్టళ్లను లక్కిరెడ్డిపల్లె జూనియర్ సివిల్ జడ్జి ఫైజున్నీసా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించి అక్కడి సమస్యలపై వార్డెన్‌లను అడిగి తెలుసుకున్నారు. ఆమె దృష్టికి వచ్చిన సమస్యలను నమోదు చేసుకున్నారు. ఎస్సీ హాస్టల్ వార్డెన్ కేశవులును ఆమె అభినందించారు. కార్యక్రమంలో ఆర్కే వ్యాలీ సీఐ నాగరాజు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

పులివెందుల రూరల్ : పులివెందుల డివిజన్ పరిధిలోని రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆర్అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా శనివారం బాధ్యతలు చేపట్టిన మాధవి తెలిపారు. నియోజవర్గ నియోజవర్గంలోని గ్రామీణ ప్రాంతాలలో రోడ్లకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు. ఇక్కడ పనిచేస్తున్న సిద్ధారెడ్డి కర్నూల్‌కు బదిలీ అయ్యారు.

చదువు నశించని ఆభరణం

కమలాపురం : మనిషికి నశించని ఆభరణం చదువేనని స్థానిక జడ్పీ బాయ్స్ హైస్కూల్ హెచ్‌ఎం ఖాజాపర్వీన్ తెలిపారు. శనివారం ఆ స్కూల్ విద్యార్థులకు ఏకలవ్య ఫౌండేషన్ సహకారంతో వంటింట్లో వాడే పదార్థాల ప్రయోజనాలు అనే అంశంపై ప్రాజెక్ట్ పని పోటీ నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు మైనార్టీ జిల్లా నాయకుడు ఖాదర్‌బాషా బహుమతులు అందజేశారు. అలాగే ఇటీవల జిల్లా కలెక్టర్ 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో మండల టాపర్‌గా పాఠశాలకు చెందిన పునీత్‌కుమార్‌రెడ్డి నిలిచా డు. జహీర్, అశ్వాక్‌లు తృతీయ స్థానంలో నిలి చారు. వారికి ఖాదర్‌బాషా తన సొంత నిధులతో పునీత్‌కు రూ.1500, తృతీయ స్థానంలో నిలిచిన వారికి రూ.600 చొప్పున నగదును అందజేశారు.

బహిరంగ ధూమపానం చేసే వారిపై చర్యలు తీసుకోవాలి

పులివెందుల టౌన్ : బహిరంగ ధూమపానం చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ నేసే జాన్‌పాల్ కోరారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఉన్న మున్సిపల్ కమిషనర్ రాముడును హెచ్‌ఆర్‌పీసీ చైర్మన్ జాన్‌పాల్ కలిసి వినతి పత్రం అందజేశారు.

చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించు.. స్వామీ

ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకమైన, పవిత్రమైన శ్రీవెంకటేశ్వరస్వామి లడ్డూ మీద అబండాలు వేసి మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని అప్రతిష్టపాలు చేయాలన్న ఒకే ఉద్దేశ్యంతో చంద్రబాబు తన కపట నాటకాన్ని లడ్డూ రూపంలో బయటపెట్టారు. ఓ దేవదేవుడా వైకుంఠేశ్వర స్వామి చంద్రబాబునాయుడికి మంచి బుద్ధిని ప్రసాధించి ఆయన చేసిన పాపాల నుంచి ఆయనకు విముక్తిని కల్పించు స్వామి అంటూ పట్టణం, పల్లెల్లోని ప్రతి ఆలయాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వేడుకున్నారు..



ఎర్రగుంట్ల : దేవాలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి



శ్రీవేంకటరమణుడి గుడికి వెళుతున్న మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

పులివెందుల టౌన్ : వంద రోజుల పాలన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే తిరుమల లడ్డూ వివాదాన్ని సీఎం చంద్రబాబు వివాదస్పద వ్యాఖ్యలు చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని స్థానిక వైఎస్ రాజారెడ్డి భవన్ పాత ఎమ్మెల్యే ఆఫీస్ వద్ద నుంచి వైఎస్సార్‌సిపీ శ్రేణులతో కలిసి గోవింద నామస్మరణలతో శ్రీవేంకటరమణుడి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు లడ్డూ విషయంలో అబాసుపాలై ఇక డిక్లరేషన్ రాద్ధాంతం చేయడం నీచాతి నీచమైన చర్య అన్నారు. చంద్రబాబుకు ఆ దేవదేవుడు మంచి బుద్ధిని ప్రసాదించి మంచి పాలన అందించేలా చూడాలని భగవంతుడిని వేడుకున్నామన్నారు. ఎంతోమంది మనోభావాలను దెబ్బతీసే విధంగా సీఎం చంద్రబాబు రాజకీయాలు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చిన్నప్ప, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బలరామిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రుక్మిణీదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ హాలు గంగాధరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నూర్‌బాషా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు రసూల్, జేసీఎస్ ఇన్‌చార్జి చంద్రమౌళి, శ్రీరంగనాథ, అంకాలమ్మ ఆలయాల చైర్మన్లు సుధీకర్‌రెడ్డి, నాగేంద్ర ప్రసాద్, బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, మహిళా నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో చంద్రబాబు చేసిన పాపాలు ప్రజలకు తగల కుండా ప్రత్యేక పూజలను వైఎస్సార్‌సీపీ నాయకులు నిర్వహించి మాట్లాడారు. 100 రోజుల్లోపు సూపర్ సిక్స్ హామీలు నెరవేరుస్తామని చెప్పిన చంద్రబాబు టీం పింఛన్లు మినహా ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ప్రజలు వాటి గురించి ప్రశ్నిస్తారని చంద్రబాబు లడ్డులో కల్తీ జరిగిందని తెరపైకి తెచ్చారన్నారు. వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి వెళ్తున్న జగన్‌ను డిక్లరేషన్ తదితర ఆంక్షలు పెట్టి వెళ్లకుండా చేశారన్నారు. చంద్రబాబు చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, మహ్మద్ సాదిక్, తదితరులు పాల్గొన్నారు. కాగా వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి ఎర్రగుడిపాడు గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : మండలంలోని చిలంకూరు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో చంద్రబాబు పాపాలు ప్రజలకు తలగకుండా ప్రక్షాలన పూజలను జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత్వం మా మతం అని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నోసార్లు చేప్పారన్నారు. సీఎం చంద్రబాబు చేస్తున్న దుష్ప్రచారం ప్రపంచ వ్యాప్తంగా హిందూ మతాన్ని కించపరిచే విధంగా ఉందన్నారు. తిరుమల లడ్డుకు ఉన్న ప్రాధాన్యత బీజేపీ నేతలకు తెలియదా అని ప్రశ్నించారు. చంద్రబాబు ఎన్నికల మేనేఫేస్టోలో చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను డైవర్ట్ చేసేందుకు పవిత్రమైన తిరుమల లడ్డుపై దష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో చిలంకూరు గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి కలిసి పూజలు చేసి మాట్లాడారు. తిరుమల లడ్డూ ప్రతిష్టను సీఎం చంద్రబాబు దుష్ప్రచారం చేసి హిందూ మతాన్ని కించపరిచే విధంగా మాట్లాడుతున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మైనార్టీ కన్వీనర్ మునీర్, యూత్ కన్వీనర్ రవిశంకర్‌గౌడ్, మార్కెట్ యాడ్ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, సర్పంచ్ జగన్నాథ్‌రెడ్డి, ఎంపీటీసీలు చంద్రశేఖర్, భారతి, బ్రహ్మయ్య, బాబా షరీఫ్, కొండయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : స్థానిక గంగమ్మ ఆలయంలో మండల వైఎస్సార్ సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడ ప్రభాకర్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కో కన్వీనర్ కళాయాదవ్, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ వర్దిరెడ్డి సురేంద్రరెడ్డి, కువైట్ బాషా, లారెన్స్ పాల్గొన్నారు.

చెన్నూరులో..

వల్లూరు (చెన్నూరు) : స్థానిక శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి (కోట్ల స్వామి)ఆలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుమ్మళ్ల సాయికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో 101 టెంకాయలను కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ సురేష్‌యాదవ్, సుబ్బారెడ్డి, నిరంజన్‌రెడ్డి, మెడికల్ రవి, గుమ్మల శివారెడ్డి, వార్డు మెంబర్ మహేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : స్థానిక శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో ధ్వజస్తంభం వద్ద 108 టెంకాయలు కొట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని చంద్రబాబు ప్రజలను తప్పుదారి పట్టించేందుకే తిరుమల లడ్డు ప్రసాదంపై దుమారం లేపారన్నారు. అనంతరం గండి వీరాంజనేయస్వామి సన్నిధిలోనూ పూజలు నిర్వహించి 108 కొబ్బరి కాయలు కొట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి తనయుడు తుషార్ నాగిరెడ్డి, సర్పంచులు వెంకటసుబ్బయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి, నరసింహులు, శ్రీధర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు శేషారెడ్డి, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : తిరుమల తిరుపతి దేవస్థానాన్ని సీఎం చంద్రబాబు రాజకీయాలకు వాడుకోవడం దుర్మార్గమైన చర్య అని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, మండల కన్వీనర్ నాగేళ్ల సత్య ప్రభావతమ్మ, జెడ్పీటీసీ కె.వెంకటబయపురెడ్డి, ఎంపీపీ చల్లాగంగాదేవి, పీసీబీ మాజీ డైరెక్టర్ మరకా శివకృష్ణారెడ్డిలు తెలిపారు. వారు స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో చంద్రబాబు మంచి బుద్ధి ప్రసాదించాలని వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మండి మాపీరా, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గౌస్ పీరా, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని వేల్పుల గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకుడు లింగాల రామలింగారెడ్డి ఆధ్వర్యంలో శ్రీరామాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నిర్మల, ఎంపీటీసీ బాబ్‌జాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మండల కన్వీనర్ రఘునాథరెడ్డి పాల్గొని మాట్లాడారు. చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేయలేక ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని ప్రచారానికి శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాఘవయాదవ్, సంగమేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ శివాంజనేయరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : గంగనపల్లెలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం.రమణారెడ్డి పాప ప్రక్షాళన పూజలు చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ మండల ఉపాధ్యక్షుడు నాగమల్లారెడ్డి, మాజీ ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ చావలి శివ, వైఎస్సార్ సీపీ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, రామమోహన్‌రెడ్డి, వీరారెడ్డి, రమణ, హైదర్, గౌరిశంకర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

పెద్దముడియంలో..

పెద్దముడియం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మండల కన్వీనర్ చవ్వా కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పెద్దముడియం గ్రామంలోని పలు ఆలయాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : స్థానిక శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో వేద పండితులు ఆధ్వర్యంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పులివెందుల శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతిపక్షంపై తప్పుడు ప్రచారాలు చేయడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, మండల పరిశీలకుడు రామమునిరెడ్డి, డైరెక్టర్ శివశంకర్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ రజినీకాంత్‌రెడ్డి, తాలుకా కార్యదర్శి దశరథరామిరెడ్డి, ఎంపీటీసీ విజయ్ శంకర్, సర్పంచ్‌లు చంద్రశేఖరరెడ్డి, రమణారెడ్డి, గోపాల్, మండల రైతు సంఘం నాయకులు వెంకట్రామిరెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : వెలిదండ్ల గ్రామ సమీపంలోని శ్రీవరదరాజుల స్వామి ఆలయంలో కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని మండల ఎంపీపీ రమాదేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, రమేష్‌కుమార్‌రెడ్డి, నాగేంద్రనాథరెడ్డి, సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : స్థానిక లక్ష్మీప్రసన్న వెంకటేశ్వస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు హృషికేశవరెడ్డి, అధికార ప్రతినిధి ఉప్పలపాటి యోబులు స్వామి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు హిందూవుల మనోభావాలను దెబ్బతీస్తున్నాడన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మార్తల పెద్దలఓబుళరెడ్డి, గంగాధర్, మురళి, బెల్లంకొండు షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలను దర్శించుకున్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

తిరుమల పవిత్రను స్వామి వారిప్రసాదం, విశిష్టతను వెంకటేశ్వర స్వామి వైభవాన్ని టీటీడీ ప్రతిష్టను దెబ్బతీసేవిధంగా ఎన్‌డీఏ నాయకులు తమ స్వార్ధ రాజకీయాలకు వేంకటేశ్వ స్వామివారిని వాడుకుంటున్నారని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి తెలిపారు. శనివారం ఆయన తిరుపతి లడ్డుపై చేస్తున్న అసత్యప్రచారంపై కూటమి ప్రభుత్వం చేసినపాపాన్ని ప్రక్షాళనకు వైఎస్సార్‌సీపీ పిలుపు నివ్వడంతో తిరుమలలో స్వామివారిని దర్శించుకున్నారు.



పెద్దముడియం ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



గంగనపల్లెలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



చింతకొమ్మదిన్నె: గంగమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



వేల్పుల రామాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకుడు రామలింగారెడ్డి



మైలవరంలోని సుంకులమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మైలవరంలో..

మైలవరం : వద్దిరాల సుంకులమ్మ ఆలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి, ఎంపీటీసీ శివరామిరెడ్డి, మాజీ సర్పంచ్ చెన్నారెడ్డి, శివారెడ్డి, ఓబుళరెడ్డి, సుబ్రమణ్యం, శేఖర్, శంకర్‌యాదవ్ జయరామ్‌లు అమ్మవారికి పూజలు చేయించారు.



జమ్మలమడుగులోని లక్ష్మీప్రసన్న ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు



తిరుమల స్వామి వారి సన్నిధిలో రామసుబ్బారెడ్డి, సోదరుడు గిరిధర్‌రెడ్డి



తొండూరు : శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



లింగాలలోని వరదరాజులస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వేంపల్లె : శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



చక్రాయపేటలోని శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో కొబ్బరి కాయలు కొడుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు



వేముల ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి, జెడ్పీటీసీ



కమలాపురంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



చెన్నూరులో ఆలయంలో టెంకాయలను కొడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వీరపునాయునిపల్లెలోని ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వమిస్తున్న వైసీపీ నాయకులు

తాత్కాలిక కోర్టు భవనాన్ని పరిశీలించిన జిల్లా జడ్జి

కమలాపురం : స్థానిక జూనియర్ సివిల్ కోర్టుకు తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్న భవనాన్ని జిల్లా జడ్జి శ్రీదేవి శనివారం పరిశీలించారు. కమలాపురంలోని కోర్టు భవనం బ్రిటీష్ హయాంలో నిర్మించిన గదుల్లో నడుస్తోంది. ఆ భవనం శిథిలావస్థకు చేరడంతో కోర్టుకు కొత్త భవనం నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అయితే ప్రస్తుతం ఉన్న కోర్టు భవనాన్ని పూర్తిగా పడగొట్టి కొత్త భవనం నిర్మించాల్సి ఉంది. కొత్త భవనం నిర్మించేంత వరకు సమీపంలో ఉన్న సబ్ ట్రెజరీ కార్యాలయంలోని కింది పోర్షన్‌ను కోర్టు సేవలకు వినియోగించు కోవడానికి కలెక్టర్ నుంచి కోర్టు వర్గాలు అనుమతి తీసుకున్నారు. ఈ భవనంలో తాత్కాలికంగా కోర్టును ఏర్పాటు చేసే ప్రక్రియను జిల్లా జడ్జి, స్థానిక మెజిస్ట్రేట్ లావణ్యతో కలసి పరిశీలించారు. ఎస్‌టీఓ భవనంలో ఉన్న పెద్దహాల్‌ను ఉడ్ ద్వారా గదులుగా ఏర్పాటు చేయాలని, ఏ గది ఎక్కడ ఏర్పాటు చేయాలో స్థానిక కోర్టు సిబ్బంది, న్యాయ వాదులకు ఆమె సూచనలు జారీ చేశారు. మెజిస్ట్రేట్ బెంచ్, న్యాయవాదుల బెంచ్ తదితర అన్ని సౌకర్యాలు ఉండేలా అన్ని కోణాల్లో ఆలోచించి తాత్కాలిక కోర్టును ఏర్పాటు చేయాలని ఆమె కోర్టు సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో సీఐ ఎస్‌కే రోషన్, ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి, స్థానిక న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



తాత్కాలిక భవనాన్ని పరిశీలిస్తున్న జిల్లా జడ్జి శ్రీదేవి, స్థానిక మేజిస్ట్రేట్ లావణ్య

జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

వేంపల్లె : 38వ జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు వేంపల్లె జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల పీఈటీ రాజశేఖర్ తెలిపారు. తమ పాఠశాలకు చెందిన సరిబాల ఆదిశేషారెడ్డి, అలవలపాడు విష్ణువర్ధన్, కంతూరి వెంకట శ్రీరామ్‌లు ఎంపికయ్యారు. ఈనెల 20, 21వ తేదీలలో వేంపల్లె బాలుర పాఠశాలలో రాష్ట్రస్థాయిలో కడప జిల్లా జట్టు తరఫున ప్రతిభ కనబరిచినందుకు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. అక్టోబర్ మూడవ తేదీ నుంచి ఏడవ తేదీ వరకు హైదరాబాద్‌లోని నాగూర్‌గుకిలో జరిగే జాతీయ పోటీలలో వీరు పాల్గొంటున్నారు. తమ పాఠశాల విద్యార్థుల ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయురాలు శివమునమ్మ హర్షం ప్రకటించారు.



ప్రతిభ చూపిన విద్యార్థులతో పీఈటీ, పీడీలు

విద్యార్థులలో పఠన సామర్థ్యాలను పెంపొందించాలి

ఎర్రగుంట్ల : ప్రతి పాఠశాలలో గ్రంథాలయాలను ఏర్పాటు చేసి విద్యార్థులలో పఠనా సామర్థ్యాలను పెంపొందించాలని డిప్యూటీ డీఈఓ కృష్ణప్ప తెలిపారు. శనివారం పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆయన మధ్యాహ్నం భోజనంను ఆకస్మీకంగా తనిఖీ చేసి విద్యార్థులతో కలసి భోజనం చేసి మాట్లాడారు. మండల విద్యాధికారి శివప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

పులివెందుల రూరల్ : పట్టణంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయ కాంపౌండ్‌లోని బిల్లు కౌంటర్, పాత ఈ ఆర్‌ఓ బిల్డింలోని బిల్లు కౌంటర్‌లో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటలవరకు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చునని విద్యుత్ ఏఈఈ జగదీశ్వరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి ఆర్ట్ తయారీపై అవగాహన

ఎర్రగుంట్ల : ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి ఏదైన ఆర్టు తయారిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ శేషఫణి తెలిపారు. శనివారం పట్టణంలోని నాలుగోవ సచివాలయంలో ఆయన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల చాలా నష్టాలు ఉన్నాయని అందుకే వాటితో ప్రజలకు ఉపయోగపడే ఆర్టులను తయారి చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

ఘనంగా గుర్రం జాషువా జయంతి

వేంపల్లె : స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం గుర్రం జాషువా 129వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చెరసాల యోగాంజనేయులు మాట్లాడుతూ మూడ నమ్మకాలపై విశ్వాసాలు, కులవివక్ష, అంటరానితనం, ఆచారాలు రాజ్యమేలే కాలంలో వాటికి వ్యతిరేకంగా పోరాడిన సంఘసంస్కర్త గుర్రం జాషువా అన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

నేడు పార్నపల్లెకు మంత్రి రాక

లింగాల : పార్నపల్లెకు ఆదివారం ఉదయం 9.30 గంటలకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ రానున్నారని బీజేపీ నియోజకవర్గ పరిశీలకులు మహేశ్వరరెడ్డి తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

ఇళ్ల లబ్ధిదారులు గృహ నిర్మాణ పనులు చేపట్టాలి

పులివెందుల టౌన్ : ఇళ్ల లబ్ధిదారులు గృహ నిర్మాణ పనులను చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రాముడు అధ్యక్షతలో నిర్వహించిన మనఇళ్లు-మన గౌరవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పీఎంఏవై కింద మంజూరైన ఇళ్లను వేరే స్కీంకు మార్చడానికి వీల్లేదని.. ఈ స్కీం ద్వారా కూడా కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేస్తుందని.. ఈ విషయాన్ని ఇళ్ల లబ్ధిదారులు గమనించి ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజుల్లా, డ్వాక్రా మహిళలు, హౌసింగ్ సిబ్బంది, ఇంటి లబ్ధిదారులు పాల్గొన్నారు.

వల్లూరులో..

వల్లూరు : పక్కా గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో జయ శ్రీ తెలిపారు. మండల పరిధిలోని దిగువపల్లెలో గృహనిర్మాణ శాఖ ఆధ్వర్యంలో మన ఇల్లు-మన గౌరవం కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పీఎంఏవై పథకం కింద మంజూరైన గృహాలను ఇతర పథకాలకు మార్చడానికి వీలు కాదని తెలిపారు. ఈ పథకం కింద మంజూరైన గృహాలకు 2025 మార్చి ఆఖరు వరకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కుళాయప్ప, ఏపీఎం శైలజ పాల్గొన్నారు.

ముద్దనూరులో

ముద్దనూరు : మండలంలో పక్కాగృహాల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ముకుందరెడ్డి తెలిపారు. శనివారం ఆయన ముద్దనూరులోని లేఅవుట్‌లను పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి లబ్ధిదారులంతా స్వగృహాల్లో చేరాలని ఆయన సూచించారు.

కడప ఉక్కు కోసం పోరాటం చేద్దాం

జమ్మలమడుగు : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్‌ను యువత స్ఫూర్తిగా తీసుకుని కడప స్టీల్‌ప్లాంట్ సాధన కోసం పోరాటం చేస్తామని డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి తులసీశ్వరయాదవ్ తెలిపారు.

శనివారం భగత్ సింగ్ 117వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.